# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

గురువారం 16 నవంబర్ 2023 పేజీలు : 6








## సైబర్ క్రైమ్ పోలీసుల ...
# పనితీరు భేష్

2

- ఫిర్యాదుదారులకు అండగా నిలుస్తున్న పోలీసులు
- సైబర్ ఫిర్యాదు అందిన వెంటనే అప్రమత్తమై సకాలంలో బాధితులకు న్యాయం చేస్తున్న సైబర్ పోలీసులు.
- జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల ద్వారా పోగొట్టుకున్న రూ.10,28,229/- లను సైబర్ నేరగాళ్ల నుండి రికవరీ
- నేరుగా బాధితుల బ్యాంకు ఖాతాలకు రీఫండ్
- దొంగతనాలు, మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి







# టీడీపీ విజయం తధ్యం

- ఈ సారి ప్రజలే గెలిపిస్తామంటున్నారు
- ఏ ప్రాంతానికి వెళ్లినా విశేష స్పందన
- 2024లో టీడీపీ గెలుపు ఖాయం
- సైకో ప్రభుత్వం పోవాలి.. సైకిల్ రావాలి
- మాజీ మంత్రి పొంగూరు నారాయణ
- 50 డివిజన్‌లో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ
- నారాయణకు అపూర్వ స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరం 50 డివిజన్ ,సంతపేట నాలుగు కాళ్ల మండపం , 3వ డివిజన్ జాఫర్ సాహెబ్ కాలువ కట్ట తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు. నారాయణకి.డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు డివిజన్‌లో పర్యటిస్తూ.బాబు షూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ.వైసీపీ అరాచక పాలనను తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు

..మిగతా 2 లో



# అసమర్థ పాలనతో ..రాష్ట్రం అధోగతి

- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్
- ప్రజాబలం ఉన్నంతవరకూ..
- చంద్రబాబును ఆపలేరు
- రానున్న ఎన్నికల్లో తేదేపా విజయం తధ్యం
- రాష్ట్ర అభివృద్ధి బాబుతోనే సాధ్యం
- వైసీపీ పాలనలో అన్ని వర్గాలకూ ఇబ్బందులు

5



ప్రజాప్రశ్న గురువారం 16 నవంబర్ 2023

# టీడీపీ విజయం తథ్యం



**(మొదటిపేజీ తరువాయి)**

నారాయణ మీడియాతో మాట్లాడుతూసాధారణంగా మనం వెళ్లి ప్రజల్ని ఓట్లు వేయమని అభ్యర్థిస్తాం.కానీ ఈ సారి మేము ఎక్కడికి వెళ్లినా. మేము అడగక్కముందే.మీకు ఓట్లు వేసి గెలిపించుకుంటామని చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. వైసీపీ సాగిస్తోన్న అరాచక పాలనపై ప్రజల్లో అవేరెన్స్ రావడం శుభపరిణామన్నారు. వీటన్నంటికి కారణంగా.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని గుర్తు చేశారు. 2024లో టీడీపీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూఈ సారి రౌడీలకి వేటు వేయకూడదని ప్రజలు నిర్ణయం తీసుకునేశారని తెలిపారు. 2024లో అభివృద్ధి ప్రధాన నారాయణ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. ఏ ప్రాంతానికి వెళ్లినా తెలుగుదేశం ప్రభుత్వానికి రోజు రోజుకి ఆదరణ పెరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ,నగర అధ్యక్షుడు మామిడాల మధు ,50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కప్పిర శ్రీనివాసులు, నగర మహిళ అధ్యక్షురాలు రేవతి .3వ అధ్యక్షుడు కోవి రమణయ్య,డివిజన్ ఇంచార్జ్ కొమర విజయమ్మ.., టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.ల



## ముమ్మారెడి దంపతులకు పరామర్శించిన మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి



**రాము -ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ముమ్మారెడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముమ్మారెడి ఇందిరమ్మ దంపతులను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి బుధవారం ఆయన నివాసంలో ఆమె పరామర్శించారు. ఇటీవల ప్రభాకర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతూ ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. ఈమె వెంట నాయకులు ముమ్మారెడి రవీందర్ రెడ్డి, ముమ్మడి సుబ్బారావు యాదవ్, కొండూరు దామోదర రాజు, ఎంపీటీసీ సభ్యులు గుంటమడుగు రఘురామ రాజు, సొసైటీ డైరెక్టర్ బట్టా సుధాకర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## టిప్పర్, లారీ సీజ్

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి మండలం, శానంబట్ల గ్రామ పరిసరాల్లో ఉన్న స్వర్ణముఖి నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ ను పోలీసులు నాగాలమ్మ ఆలయం దగ్గర పట్టుకున్నారు. బిల్లులు లేకుండా తరలిస్తుడంగా టిప్పర్ ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే నేషనల్ హైవే పై అధిక లోడ్ తో వెళుతున్న గ్రానైట్ లారీని విజిలెన్స్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. లారీని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన పూర్తి వివరాలను విచారణ అనంతరం తెలుపుతామని పోలీసులు, విజిలెన్స్ అధికారులు తెలిపారు.





# తిరుపతి సైబర్ క్రైమ్ పోలీసుల పనితీరు భేష్

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా లో పలు విధాలుగా ప్రజలు సైబర్ క్రైమ్ బారిన పడి మోసపోతున్నారు పోలీస్ శాఖ కూడా పలు రకాల అవగాహణ కార్యక్రమాలు చేపట్టినా అదో రకమైన మోసలకు ప్రజలు గురౌతున్నారు ఈ విషయములో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి లేదంటే మోసపోవడం సాధారణంగా జరుగుతూంటుంది దీనికి అడ్డు కట్ట వేయాలంటే జాగర్త పడటం తప్ప మరో మార్గం లేదు కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పోలిస్ శాఖ విజ్ఞప్తి చేస్తుంది.. ఇదే క్రమంలో సైబర్ బాధితులు క్రైమ్ ఆఫీస్ కి వచ్చిన తరువాత జరిగిన విషయం తెలుసుకొని వారికి మొత్తం గా నగదును ఇప్పించడం జరుగుతూ ఉంది అలాగే గత నేలలో
రూ.10,28,229/-లి ల రూపాయల నగదు ను వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ అయ్యే విధంగా జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర రెడ్డి పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ పోలీసు సిబ్బందిని అప్రమత్తం ఉంటు తగు చర్యలు తీసుకొని సకాలంలో బాధితులకు న్యాయం చేస్తూ అండగా నిలవడం జరుగుతూ ఉంది.

ఇటీవల కాలంలో జిల్లా వ్యాప్తంగా జరిగిన పలు సైబర్ నేరాలను జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు ఛేదించారు, వాటి వివరాలు ఆయన తెలిపారు.

1. చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండు ఒక ఐటీ ఉద్యోగి అయిన మహిళకు , వాట్సాప్ నందు ఒక ఫేక్ లింక్ ను సెండ్ చేసి మీరు కేవైసీ అప్డేట్ చేసుకోవాలి అని చెప్పగా, ఆమె ఆ లింకు ని క్లిక్ చేయగా మొత్తం 2,12,787/- రూపాయలు పోగొట్టుకోవడం జరిగినది. వెంటనే తిరుపతి సైబర్ క్రైమ్ ఆఫీస్ ను సంప్రదించగా, సైబర్ క్రైమ్ పోలీసులు అది ఫేక్ ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్ కార్డ్ డిపార్ట్మెంట్ అని గుర్తించి వెంటనే 1,70, 941/- రూపాయలను ఆమె బ్యాంక్ ఖాతాకు రిఫండ్ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు.

2. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండు ఒక ఐటీ ఉద్యోగి అయిన మహిళకు కొత్తగా ఐసిఐసిఐ క్రెడిట్ కార్డు వచ్చింది. తరువాత ఐసిఐసిఐ కస్టమర్ కేర్ నుండి కాల్ చేస్తున్నామని కాల్ చేసి, మీరు కేవైసీ అప్డేట్ చేసుకోవాలి ఓటిపి చెప్పమనగా, ఆమె వెంటనే ఓటిపి చెప్పడం వలన మొత్తం 4,23,048/- రూపాయలు పోగొట్టుకోవడం జరిగినది. వెంటనే తిరుపతి సైబర్ క్రైమ్ ఆఫీస్ ను సంప్రదించగా, సైబర్ క్రైమ్ పోలీసులు అది ఫేక్ ఐసిఐసిఐ బ్యాంకు కస్టమర్ కేర్ అని గుర్తించి వెంటనే 2,16,857/- రూపాయలను ఆమె బ్యాంక్ ఖాతాకు రిఫండ్ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు.

3. రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేయు ఒక రైల్వే ఉద్యోగి అయిన ఒక వ్యక్తికి, మీ ఐసిఐసిఐ క్రెడిట్ కార్డు అమౌంట్ ఇంక్రీజ్ చేస్తామని ఓటిపి చెప్పమనగా, అతను వెంటనే ఓటిపి చెప్పడం వలన మొత్తం 1,58,668/- రూపాయలు పోగొట్టుకోవడం జరిగినది. వెంటనే తిరుపతి సైబర్ క్రైమ్ ఆఫీస్ ను సంప్రదించగా, సైబర్ క్రైమ్ పోలీసులు అది ఫేక్ ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్ కార్డ్ డిపార్ట్మెంట్ అని గుర్తించి వెంటనే 1,42,627/- రూపాయలను సదరు వ్యక్తి యొక్క బ్యాంక్ ఖాతాకు రిఫండ్ చేయించడం జరిగిందని ఆయన అన్నారు.

4. శ్రీకాళహస్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేయు సచివాలయ మహిళా పోలీస్ ఉద్యోగికి, ఐసిఐసిఐ క్రెడిట్ కార్డు రివార్డ్ పాయింట్స్ ని క్యాష్ గా కన్వర్ట్ చేస్తామని ఓటిపి చెప్పమనగా, ఆమె వెంటనే ఓటిపి చెప్పడం వలన మొత్తం 68,000/- రూపాయలు పోగొట్టుకోవడం జరిగినది. వెంటనే తిరుపతి సైబర్ క్రైమ్ ఆఫీస్ ను సంప్రదించగా, సైబర్ క్రైమ్ పోలీసులు అది ఫేక్ ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్ కార్డ్ డిపార్ట్మెంట్ అని గుర్తించి వెంటనే పోగొట్టుకున్న మొత్తం డబ్బులను 68,000/- రూపాయలను ఆమె బ్యాంకు ఖాతాకు రిఫండ్ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు.

5. ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండు ఒక మహిళ యొక్క అకౌంట్ నుండి ఆమెకు తెలియకుండా %=౦%.1,80,000/- రూపాయలు డెబిట్ అవడంతో, వెంటనే తిరుపతి సైబర్ క్రైమ్ ఆఫీస్ ను సంప్రదించగా, సైబర్ క్రైమ్ పోలీసులు అన్-ఆర్థరైజ్డ్ ట్రాన్సాక్షన్ గా గుర్తించి వెంటనే మొత్తం అమౌంట్ %=౦%.1,80,000/- రూపాయలను బాధితురాలి అకౌంట్ కి రిఫండ్ చేయించడం జరిగిందని ఆయన అన్నారు.

6. తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండు ఒక మహిళ జాబ్ ఫ్రాడ్ వలన %=౦%.97,000/- రూపాయలను పోగొట్టుకోగా, ఆమె అప్రమత్తమై ఒక గంట వ్యవధిలోనే సైబర్ క్రైమ్ ఆఫీస్ కి వెళ్లి ఫిర్యాదు చేయడం వలన సదరు మొత్తం %=౦%.97,000/- రూపాయలను తిరిగి ఆమె బ్యాంకు ఖాతాకు రిఫండ్ చేయించడం జరిగిందని ఆయన అన్నారు.

7. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండు ఒక మహిళ క్రెడిట్ కార్డు ఫ్రాడ్ వలన 14,500/- రూపాయలను పోగొట్టుకోగా, ఒక రోజు వ్యవధిలో ఆ అమౌంట్ మొత్తాన్ని 14,500/- రూపాయలను తిరిగి ఆమె బ్యాంకు ఖాతాకు రిఫండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

8. చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండు ఒక వ్యక్తి %ూాజ్రూా% (ఏఈపిఎస్) ఫ్రాడ్ ద్వారా 26,500/- రూపాయలను పోగొట్టుకోగా, సకాలంలో అమౌంట్ మొత్తాన్ని 26,500/- రూపాయలను సదరు వ్యక్తి యొక్క బ్యాంకు ఖాతాకు తిరిగి రిఫండ్ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు.

9. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండు ఒక షాపు వ్యక్తికి ,ఫేక్ కొరియర్ ఆఫీస్ నుండి ఫోన్ రాగా మీ కొరియర్ రావడానికి ఐదు రూపాయలు చెల్లించాలని చెప్పి, ఈ లింకు మీద క్లిక్ చేయండి అని చెప్పగా, ఆ షాపు వ్యక్తి లింక్ క్లిక్ చేయగా రూ.24,800/- అమౌంట్ డెబిట్ అయినది. వెంటనే అతను సైబర్ క్రైమ్ ఆఫీస్ కి రాగా సకాలంలో అమౌంట్ మొత్తాన్ని తిరిగి అతని బ్యాంకు ఖాతాకు రిఫండ్ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు.

10. తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో సైబర్ నేరగాల చేత మోసపోయినట్లు ఒక కేసు నమోదు కాబడినది. ఆ కేసులో బాధితుడు పోగొట్టుకున్న %=౦%. 2,00,500/- నుండి %=౦%. 87,000/- రూపాయలను అతని వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు రిఫండ్ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు.

తిరుపతి జిల్లా ప్రజలు ఎవరయినా సైబర్ క్రైమ్ బారిన పడినట్లయితే అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ ఆఫీస్ కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ కు గురిఅయిన 24 గంటలో వెళ్ళినట్లయితే మీకు న్యాయం జరిగే అవకాశం మెండుగా ఉంటుంది. లేదా మీరు అందుబాటులో లేనట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డితెలిపారు.

ప్రజాప్రశ్న గురువారం 16 నవంబర్ 2023



## నాడు నేడుతో పాఠశాలలకు మహర్దశ

▸▸ ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాడు నేడు పథకంతో పాఠశాలల అభివృద్ధికి మహోర్దశ కలిగిందని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె మండలంలోని పూడేరు హైస్కూల్లో నాడు నేడు పథకం ద్వారా నిర్మిస్తున్న పాఠశాల అదనపు భవనాల స్లాబ్ నిర్మాణాలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ పాఠశాలల్లో నాడు నేడు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారనితెలిపారు.నాడు నేడు పథకంతో పాఠశాలల రూపురేఖలు మారాయని తెలియజేశారు. ఆమె వెంట హై స్కూల్ కమిటీ చైర్మన్ స్వరూప, వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు, ఏ, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## జనసేన జిల్లా అధ్యక్షుడు.. మనుక్రాంత్‌రెడ్డితో నారాయణ భేటీ

▸▸ 2024లో గెలుపుపై సుదీర్ఘ చర్చ





**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు గోమతి నగర్ గూడూరు భాస్కర్‌రామిరెడ్డి నగర్‌లో ఉన్న జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డిని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 2024లో టీడీపీ – జనసేన కలిసి పని ఎలా చేయాలి.వైసీపీ అరాచక పాలనకి ఎలా స్వస్థి పలకాలన్న దానిపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగరాధ్యక్షులు మామిడాల మధు, పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిని పూర్తి చేయాలి





▸▸ పట్టణ ప్రజల కల సాకారం చేయాలి

▸▸ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వరప్రసాదరావు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిప్ చేసిగూడూరు పట్టణ ప్రజల కల సాకారం చేసేందుకు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు కంకణం కట్టుకున్నారు. గత 12 సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే వరప్రసాదరావు మంత్రులు, ముఖ్యమంత్రి ల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లి ఎట్టకేలకు నిర్మాణ పనులు చేపట్టేందుకు 25 కోట్ల రూపాయల అదనపు నిధులను మంజూరు చేయించి సిద్ధం చేయించారు. ఈ క్రమంలో ప్రారంభమైన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు ఆదేశించారు. బుధవారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను, రాణి పేట లోని నాయుడు కాల్వపై చేస్తున్న కల్వర్టు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. వినాయకుడి గుడి వద్ద పిల్లర్ ఏర్పాటుకు చేపట్టిన గడ్డర్ పనులను పరిశీలించి ఆర్ అండ్ బి అధికారుల నుండి వివరాలపై ఆరా తీశారు. అనంతరం అక్కడి నుండి ఐసిఎస్ రోడ్డు వరకు చేయవలసిన నిర్మాణ పనులను స్వయంగా నడుచుకుంటూ వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి సంబంధించి నాయుడు కాల్వ పై జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. అదేవిధంగా రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను కూడా తొలగించి నిర్మాణ పనులను. చేపట్టాలన్నారుకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో గూడూరు ఒకటి -రెండో పట్టణ ప్రజల ప్రయోజనాల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి అసంపూర్తిగా మిగిలిపోయింది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో గూడూరు పట్టణ ప్రజల ప్రయోజనాలను తుంగలో తొక్కి అక్రమ సంపాదనలపై దృష్టిపెట్టారని విమర్శించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనపై ఉన్న అభిమానంతో గూడూరు నియోజకవర్గ సంక్షేమం కోసం అనేక నిధులను మంజూరు చేశారన్నారు. ఆ క్రమంలో గూడూరు లో అసంపూర్తిగా మిగిలిపోయిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టేందుకు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సహకారంతో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభిస్తున్నామన్నారు. డిసెంబర్ నెలాఖర కల్లా పూర్తిచేసి పట్టణ ప్రజలకు కానుక గా అందిస్తామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని తిరిగి మళ్ళీ ఆదరించి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే వెంట ఆర్ అండ్ బి అధికారులు, గూడూరు నెంబర్ 24 పిఎసిఎస్ డైరెక్టర్ మనుబోలు కృష్ణయ్య,వైసిపి నాయకులు ముప్పాళ్ళ చంద్రమోహన్ రెడ్డి, అజీజ్ భాయ్, అల్తాఫ్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బ్యానర్ ప్రింటింగ్ షాప్ ప్రారంభం

▸▸ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి రూరల్ మండలం వాని నగర్ నందు గిరీష్, ప్రవీణ్, కిషోర్ ల కే. బి.స్ నూతన బ్యానర్ షాప్ ను ప్రారంబి ంచిన చిత్తూర్ పార్లమెంటరీ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి పులివర్తి నాని షాప్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చైర్ పర్సన్ కటకం దీపికకు పుట్టినరోజు శుభాకాంక్షలు

▸▸ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక జన్మదిన వేడుకలను బుధవారం నాయుడుపేట ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చైర్ పర్సన్ కటికం దీపిక కు శాలువాలు కప్పి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయ ణరెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యాం రెడ్డి, ఏఎంసీ చై ర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి పలువురు వైసిపి నాయకు లు చైర్ పర్సన్ దీపికకు శాలవాలు కప్పి పూలమాలవేసి జన్మదిన శుభా కాంక్షలు తెలి యజేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పంచిపె ట్టారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారె డ్డి, చదలవాడ కుమార్, కావేరి పాకం అశోక్ కుమార్ ,గందవల్లి సిద్ద య్య, కటకం జయరామయ్య, నల్లూరు ప్రకాష్ ,ఈదా రత్నశ్రీ,పేట చం ద్రారెడ్డి, కుబే రుమణి షేక్ రహమతుల్లా,మెస్ భాస్కర్ రెడ్డి,చేవూరు చెంగయ్య, ము త్యాల రెడ్డి, సాదు మోహన్ పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# జగనన్న పాలనదేశానికే ఆదర్శం వైకాపా యువ నాయకులు శ్రీధర్ రెడ్డి

- ప్రతి ఇంట్లోనూ మంచే కనిపిస్తోంది
- అలాంటప్పుడు వైనాట్ 175 సాధ్యమే.
- జగనన్న ఆరోగ్య సురక్ష ఓ అద్భుతం
- ప్రతి పేదవాడు ఆనందంగా ఉండాలన్నదే జగనన్న ధ్యేయం
- వైయస్సార్సీపి పార్టీ రాబోయే ఎన్నికల్లో లో ఘన విజయం తథ్యం సీఎం గా జగనన్న మరోసారి గెలిపించుకుందాం





*ప్రతి పేదవాడు ఆనందంగా ఉండాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని వైకాపా యువ నాయకులు జి.శ్రీధర్ రెడ్డి అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చిన ఘనత మన ప్రభుత్వానిదని, ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసేలా జగనన్న పాలన ఉందని రాష్ట్రంలోని అన్ని, వర్గాల ప్రజలు ఏ సమస్యా లేకుండా సమసమానత్వ భావంతో.సుఖ సంతోషాలతో.. ఆయురారోగ్యాలతో జీవించా కాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభిమతమని తెలిపారు. అందుకోసమే ఆయన రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు చిత్తశుద్ధితో పూనుకున్నారనీ. పెత్తందారు లపై ఒంటరి పోరుకు సన్నద్ధమయ్యారనీ.ఆయన వెల్లడించారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడం ఖాయమని మళ్లీ ఎమ్మెల్యేగా సంజీవయ్య రావడం తథ్యమని ఆయన జోస్యం పలికారు.దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన అతికొద్ది మంది ముఖ్యమంత్రుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముందు వరుసలో నిలిచారు అని అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సీఎంగా ఖ్యాతి గడించారు అని వైకాపా యువ నాయకులు జి. శ్రీధర్ రెడ్డి అన్నారు.అనతి కాలంలో అనేక పథకాలు జాతీయ స్థాయిలో నాలుగో స్థానంలో నిలిచిన వైయస్ జగన్ పరిపాలనా ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ఆరు నెలల్లోనే నెరవేర్చేలా అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అమ్మఒడి, నాడు%--%నేడు, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం, వైయస్‌ఆర్ రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన (పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్), జగనన్న వసతి దీవెన (హాస్టల్ ఖర్చులకు ఏటా రూ.20 వేలు), ఆరోగ్యశ్రీ, తదితర అనేక పథకాలతో పాటు ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు.అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఇన్ని పథకాలు, కార్యక్రమాలను అమలు చేసిన సీఎం ఒక్క వైయస్ జగన్ మోహన్ రెడ్డి తప్ప దేశంలో మరొకరు కనిపించారు అని ఆయన అన్నారు .ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే పలు సంక్షేమ పథకాలతో ప్రజానేతగా పేరు తెచ్చుకొన్నారు అని ఆయన అన్నారు. ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి సరిలేరు అంటూ ఆంధ్రావని ముక్తకంఠంతో నినదిస్తోంది.*

**ప్రత్యేక ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్రతీపేదవాడు ఆనందంగా ఉండాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే సామాజిక న్యాయం, సంక్షేమాభివద్ధి సాధ్యపడుతుందని వైకాపా యువ నాయకులు జి. శ్రీధర్ రెడ్డి అన్నారు. రాష్ట్రాభివృద్ది జననేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైకాపా యువ నాయకులు శ్రీధర్ రెడ్డి తెలిపారుఏపీ ముఖ్యమంత్రిగా మరోసారి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎందుకు రావాలో చెప్పేందుకు సవాలక్ష కారణాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన జన రంజకంగా సాగిందని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని వివరించారు. అలాంటి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చూసేందుకు రాష్ట్ర ప్రజలు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి రావడం తథ్యమని జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమేనని చెప్పారు. వైకాపాతో పాటు సీఎం జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే ప్రతి పేదవాడికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డినేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారు కాబట్టి ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ జగనే సీఎం కావాలని పేర్కొన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్నికలు ఎప్పుడు జరిగినా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం గా చేసుకోవాలని అలాగే సులూరుపేట నియోజక వర్గం నుండి ఎమ్మెల్యే సంజీవయ్యను గెలిపించా లని కోరారు.

**జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఒక వరం :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని ఆయన తెలియజేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద, బడుగు ,బలహీన వర్గాల ప్రజలు ఏ ఒక్కరు కూడా ఆరోగ్య సమస్యలతో బాధపడకూడదని మన సీఎం తెలియజేస్తున్నారని అందువలనే బ్రహ్మాండమైన ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేదని వారు పేర్కొన్నారు.

**జగన్ మళ్లీ సీఎం కావడంచారిత్రక అవసరం :** ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే బృహత్తర కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలనిఆం ధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి మళ్లీ కావాలనిఅన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు .వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2019లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశాక రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించారు. న్నారు. కరోనా కష్టకాలంలోనూ రాష్ట్రంలో అభివృ ద్ధి ముందుకెళ్లేలా పనిచేశారన్నారు. సీఎం జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని వారు అన్నారు. జనంమెచ్చిన సీఎం జగనన్న మాట తప్పని , మడమ తిప్పని వ్యక్తిత్వం ప్రేమ, నమ్మకం, ఆప్యాయత, అనురాగాలకు పెట్టింది పేరు రాష్ట్ర ప్రజల పెన్నిధి సీఎం జగన్మోహన్ రెడ్డి అని ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా జనం మెచ్చిన నాయకుడు ప్రజల మనసు కూడగట్టుకున్న నేతగా పర్యటనలు చేస్తూ ప్రజలతో మమేకం కష్టాల్లో ఉన్న వారికి అండగా ఆర్థికంగా చేయూత అందిస్తూ సీఎం జగన్ మోహన్ రెడ్డి లో ఎదురులేని మనిషి గా రాష్ట్ర ప్రజల నుంచి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి ఆయన అన్నారు.

**జగనన్న చెప్పాడంటే చేస్తాడంతే :** ప్రజాసంకల్ప పాదయాత్రలో పర్యటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పెట్టిన నవరత్నాల పథకాలు ఇచ్చిన హామిలన్ని నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు.అందరిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం. అందచేస్తున్న ప్రోత్సాహంతో ప్రతి ఒక్కరూ. తమ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు.







## మల్లంపల్లి రూప కర్మక్రియలకు హాజరైన పులివర్తి వినీల్



**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం చిట్టతూర్ పంచాయతీ చిట్టతూర్ హరిజనవాడ గ్రామానికి చెందిన కర్మక్రియలకు హాజరైన పులివర్తి వినీల్ నాయకులు కలిసి మల్లంపల్లి రూప చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోదండ నాయుడు కర్మక్రియలకు హాజరైన పులివర్తి వినీల్





**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం ఎన్.ఆర్.కమ్మపల్లి పంచాయతీ ఎన్.ఆర్.కమ్మపల్లి గ్రామానికి చెందిన వి.కోదండ నాయుడు కర్మక్రియలకు హాజరైన పులివర్తి వినీల్ నాయకులు కలిసి కోదండ నాయుడు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నుతన వధూవరులను ఆశీర్వదించిన పులివర్తి నాని

**చంద్రగిరి ప్రతినిధి( ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగల్లు మండల తెలుగు యువత అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి వివాహానికి హాజరైన చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నూతన వధూవరులను నాయకులతో కలసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు



ప్రజాప్రశ్న గురువారం 16 నవంబర్ 2023

# ఘనంగా జనజాతీయ గౌరవ దినోత్సవం





**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** బిర్సా ముండా జన్మదినాన్ని దేశమంతా జనజాతీయ గౌరవ దినోత్సవం జరుపుకోవడానికి కారణం ఒక గిరిజన వ్యక్తిగా స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటీష్ వారికి వ్యతి రేకంగా పోరాడి సమాజానికి ఎంతో మేలుచేసి నందునే అని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక గిరిజన భవన్ లో జనజాతీయ గౌరవ దినోత్సవం %--% 2023 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రహ్మణ్యం , రాష్ట్ర ఎస్.టి.కమిషన్ మెంబర్ వడిత్యా శంకర్ నాయక్ , స్థానిక గిరిజిన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి మేలు చేసిన వ్యక్తుల జన్మ దినం, వర్ధంతి రోజుల్లో వారిని గుర్తుచేసుకుని వారి ఆశయాలను, స్ఫూర్తిని మనం అనుసరించాలని అన్నారు. బిర్సా ముండా జీవించిన కాలం 25 సంవత్సరాలు అయినా 150 సంవత్సరాలు ముందు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి , నేటి జారా?ండ్ లో బీహార్ లో ఇప్పటికి దేవుడిగా పూజిస్తున్నారంటేనే చిన్న వయస్సులోనే దేశానికి ఎంత మేలు చేసివుంటారో మనకు అర్థం అవుతుందని, ఆయన జన్మదినాన్ని నేడు మనం జనజాతీయ గౌరవ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఒక పేద గిరిజన కుటుంబంలో జన్మించి వ్యక్తి ఆనాడు చదువుకున్నందుకే విజ్ఞానంతో బ్రిటీష్ వ్యవస్థ చేస్తున్న అన్యాయాలపై పోరాడగలిగారని అన్నారు. అలాగే మన రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు ఇలా ఎందరో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని, ఆపోరాటానికి వారు చదువుకున్న విద్యే ప్రధాన కారణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు విద్యకు , వైద్యానికి ప్రత్యేక దృష్టి పెట్టి నాడు %--% నేడు తో అన్నివసతులు అందుబాటులోకి తెచ్చిందని, అట్టడుగు వర్గాల వారు మహానుబావుల జయంతి, వర్ధంతుల రోజు గుర్తుచేసుకుని, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ను అంది పుచ్చుకుని విద్యార్థులు విద్యావంతులుగా దేశానికి కీర్తిని నింపడంతో పాటు ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు. శాసన మండలి సభ్యులు సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజల వెనుకుబాటుతనానికి ఆత్మస్థైర్యం లేకపోవడమే కారణమని అన్నారు. ఎంతోమంది నా సహచర డాక్టర్లు వారి పిల్లలను ఐ ఎ ఎస్ , ఐ పి ఎస్ , వంటి వున్నత పదవులు వచ్చేలా చదివించి ఆత్మస్థైర్యం నింపారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాదయాత్రలో స్వయంగా విని, చూసిన, ఇచ్చిన మాట మేరకు విద్యకు , వైద్యానికి పెద్ద పీట వేసారని అన్నారు. దేశంలో రాష్ట్రంలో ఎంతోమంది త్యాగమూర్తుల జీవిత విశేషాలు స్ఫూర్తిగా తీసుకుని విద్యను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరు చదువుకోవాలని కోరుతున్నానని అన్నారు. రాష్ట్ర ఎస్.టి.కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ ప్రసంగిస్తూ ఒక గిరిజన బిడ్డ బిర్సా ముండా జయంతిని(15 నవంబరు 1875 ) జన జాతీయ గౌరవ దినోత్సవం గా 15 నవంబర్ 2021 నుండి భారత ప్రభుత్వ గిరిజన స్వాతంత్ర్య సమరయోధులందరికీ గౌరవం ఇవ్వడానికి ,గిరిజన ప్రాంతాల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ప్రయత్నాలను పునరుజ్జీవింపజేయడానికి నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వం కలసి కట్టుగా ఈ వేడుకలు నిర్వహస్తున్నదని అన్నారు. మన రాష్ట్రంలో కూడా అల్లూరిసీతారామరాజు వారి శిష్యులు గాం గంటం దొర , మల్లుదొర వంటి మహాను బావులను స్మరించుకోవాలని అన్నారు. గిరిజనులు సోదర బావంతో మెలగాలని రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు మంత్రి , ఉప ముఖ్యమంత్రి , కార్పోరేషన్ చైర్మన్లు , ఎం.ఎల్.సి. పదవులు, టిటిడి , శ్రీశైలం బోర్డులలో సభ్యుల పదవులు ఎస్ .టి.కమిషన్ ఏర్పాటు వంటివి చేపట్టి గిరిజనులకు పెద్ద పీట వేసారని అన్నారు. గిరిజనులు హక్కులకోసం ఐక్యతతో పోరాడాలని, పెద్ద చదువులు చదువుకోవాలని సమాజంలో వున్నత స్థాయికి ఎదగాలని అన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సూర్యనారాయణ స్వాగతోపన్యాసం చేపట్టి, జ్యోతిని వెలిగించి , స్వాతంత్ర సమరయోధ గిరిజన నాయకుల చిత్రపటానికి పూలు సమర్పించి , విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యు అధికారి పెంచల కిషోర్ , గిరిజన సంఘాల నాయకులు అక్కులప్ప నాయక్, చిరంజీవి, రఘురాం, సరస్వతి, కోటయ్య, ప్రబావతి, చంద్రశేఖర్ , సూర్యప్రకాష్ , కలావతి , వసంతమ్మ, మల్లిఖార్జున , రామచంద్రయ్య, రామయ్య, పాండురంగ విటల్, వెంకటేశ్వర్లు , గిరిజన విద్యార్థులు, పాల్గొని ప్రసంగించారు. అనంతరం సన్మాన కార్యక్రమాలు చేపట్టారు.



## నుతన వధూవరులను ఆశీర్వదించిన పులివర్తి నాని, తనయుడు

**పూతలపట్టు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చిత్తూర్ జిల్లా పూతలపట్టు నియోజవర్గానికి చెందిన ఎన్నారై టిడిపి శివ వివాహానికి హాజరైన చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ నూతన వధూవరులను నాయకులతో కలసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## మహాసభలను.. జయప్రదం చేయండి

**సిహెచ్ శివకుమార్ శశి కుమార్‌ల పిలుపు**

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నవంబర్ 26, 27 తేదీల్లో గూడూరు రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నియోజకవర్గ ఏఐటీయూసీ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు శివ కుమార్, శశి కుమార్ తెలిపారు. బుధవారం గూడూరు సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ నియోజకవర్గ ముఖ్య సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 103 ఏళ్లు పూర్తి చేసుకుని 104వ సంవత్సరంలో అడుగుపెట్టిన ఏఐటియుసి స్వాతంత్ర పోరాటంలోనూ బ్రిటిష్ కాలం నుండి పోరాడి అనేక కార్మిక చట్టాలను సాధించిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు పరచి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నానికి శ్రీకారం చుట్టిందన్నారు. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున గల్లీ నుండి ఢిల్లీ దాకా పెద్ద ఎత్తున పోరాటాలకు చేస్తోందన్నారు. ఏఐటీయూసి తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలనూ అనేక కార్మిక పోరాటాలను సాగించిందన్నారు. ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ చట్టం కాపాడుకోవడం కోసం, సంక్షేమ ఫలాలను భవన నిర్మాణ కార్మికులకు అప్పజెప్పడం కోసం అలాగే ఆటో కార్మికులకు ఈ చలానాలు రద్దు చేయాలని, నూతన ట్రాన్స్ పోర్ట్ చట్టాన్ని రద్దు చేయాలని, హమాలీ కార్మికులకు, వీధి విక్రయిదారులకు, టాక్సీ ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సంక్షేమ చట్టం సాధన కోసం, వీధి విక్రయ దారులకు 2014 వీధి విక్రయదారుల చట్టం అమలు కోసం అందరికీ గుర్తింపు కార్డులకై స్థలాలు చూపెట్టడం కోసం స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్ లో కలపాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్ కు కనీసం పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని, గుర్తింపు కార్డ్స్ ఇవ్వాలని, యూనిఫామ్ ఇవ్వాలని, అసంఘటితరంగా కార్మికులను సంఘటిత పరిచి ఉద్యమంలోకి తీసుకెళ్లడంలో భాగంగా తిరుపతి జిల్లా ప్రథమ మహాసభ కాళహస్తిలో డిసెంబర్ 17, 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాట కార్యక్రమాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నవంబర్ 26వ తేదీన గూడూరు పట్టణంలో రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో గూడూరు నియోజకవర్గ ఏఐటియుసి మహాసభను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు గూడూరు నియోజకవర్గంలో ఉన్న కార్మిక వర్గం కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ చంద్రయ్య, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్, కృష్ణ ప్రసన్న, పెంచలమ్మ, నారాయణ, ఉమా కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అసమర్థ పాలనతో రాష్ట్రం అధోగతి

**ప్రజాబలం ఉన్నతవరకు టీడీపీ అధినేత చంద్రబాబును ఎవరూ ఆపలేరని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చి ఐదు సంవ త్సరాలు పూర్తికావస్తున్నా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు.రాష్ట్రంలో సీఎం జగన్ అసమర్థ పాలనతో రాష్ట్రం అన్నివిధాలుగా వెనుకబడిందని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ విమర్శించారు. రాష్ట్రంలో అసమర్థ పాలనతో అన్ని వర్గాలప్రజలు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత తో ఉన్నారన్నారు.నిత్యా వసరవస్తువుల ధరలను విపరీతంగా పెంచారని దీంతో సామాన్య, పేద ప్రజలు ఏమీ కొనలేని.. దుస్థితిలో ఉన్నారని అన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. ఇంతటి ప్రజావ్యతి దేశ పాలనను సాగిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనపండానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.చంద్రబాబు సారథ్యంలో టీడీపీ అది కారం చేపట్టేందుకు నాయకులు, కార్యకర్తలు. ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు.**

**కోట ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి అన్నివర్గాల ప్రజలకు నరకం చూపిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ విమర్శించారు. టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొనే ప్రజ లకు సంక్షేమ పథకాలను నిలిపేస్తామని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్, గ్యాస్, సిమెంటు వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పులపాలైంది. ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నుంచి బయటకు తీసుకురావడం చంద్రబాబుకే సాధ్యం అని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు.అభివృద్ధి దిశగా రాష్ట్రానికి దశ, దిశ నిర్దేశించగల నాయకుడు చంద్రబాబునాయుడు ఒక్కడే అని టీడీపీ నాయకులపై జగన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించి. జైలుకు పంపుతున్నారు. ఇదే సైకో నైజం అని తన పరిపాలనపై తనకే కమ్మకం లేక ప్రశ్నించినవారిపై జగన్ అక్రమ కేసులు పెట్టిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని కోరారు. బాబు షూరిటీ - భవిషత్ కి గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగాకోట మండలం - కొత్తపట్నం గ్రామం లో క్లస్టర్ ఇంచార్జ్ పాదర్తి కోటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో,స్థానిక నాయకులు తిరుమూరు మురళి, చెంగల్ రావు, అనూక్ గార్లు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆనంతరం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను,బాండ్ లను అందించి ప్రచారం చేసి,స్థానికులతో కలసి ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న రాక్షస, కక్ష పూరిత పాలనను వివరించి,రేపు బాబు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి - సంక్షేమాల గురించి వారికి వివరించారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సర కాలంలో రాష్ట్రంలో జరిగిన అవినీతి అక్రమాలు భూనష్టాలు ఆక్రమ కేసులు భౌతిక దాడులు హత్యలు, ఆత్మహత్యలు అత్యాచారాలు దౌర్జన్యాలు వంటి వాటితో ప్రజలు విసిగిపోయారని ప్రతి ఒక్కరు చంద్రబాబు. ముఖ్యమంత్రి. అందితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రజలకు యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు ఎస్కే జలీల్ అహ్మద్,నాయకులు కోకొల్లు మధుయాదవ్,బాబు,శంసుద్దీన్, దారా సురేష్, యానాటి నారాయణ, బాబు, నాయబ్, రసూల్ మండల నాయకులు స్థానికలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.